Telugu Bhakti Pages

www.telugubhakti.com

# శ్రీ భద్రాచల రామదాసు కీర్తనలు

రాగము - ఆనందభైరవి - రూపకతాళము

పలుకే బంగార మాయెనా - కోదండపాణి
పలుకే బంగార మాయెనా?

పలుకే బంగారమాయె - పిలిచిన పలుకవేమి
కలలో నీ నామస్మరణ - మఱువఁ చక్కనితండ్రి॥ ॥పలుకే॥

ఇరువుగ నిసుకలోన - బొరలిన యుడుతభక్తికిఁ
గరుణించి ప్రోచితివని - నెఱ నమ్మితినిన్నే తండ్రి॥ ॥పలుకే॥

ఱాతి నాతిగజేసి - భూతలమునఁబ్ర
ఖ్యాతి చెందితివని - ప్రీతితో నమ్మితి తండ్రీ॥ ॥పలుకే॥

ఎంతవేఁడిన నీకు - సుంతైన దయరాదు
పంతము సేయనే - నెంతటివాడనయ్యా॥ ॥పలుకే॥

శరణాగతత్రాణ - బిరుదాంకుడవు గావా
కరుణించు భద్రాచల - వరరామదాసపోష॥ ॥పలుకే॥

Printer friendly pages from Telugu Bhakti Pages http://www.telugubhakti.com
For free downloads join http://groups.yahoo.com/group/TeluguBhaktiPages/